క్లుప్తంగా

వైభవంగా వీరాంజనేయ స్వామి తిరునాళ్ల



వార్షిక తిరునాళ్లలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ మధుసూదనరెడ్డి

ఇంకొల్లు(చినగంజాం): మండలంలోని పావులూరు పాలిమేర వీరాంజనేయ స్వామి వార్షిక తిరునాళ్ల మహోత్సవం సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. పర్చూరు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి పూజా కార్యక్రమాలు, కళ్యాణోత్సవం, తదితర పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సాగు పత్రాలు తీసుకోండి

వేటపాలెం: కౌలు రైతులు పంట సాగు హక్కు ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఐ. కాశీవిశ్వనాథ్ తెలిపారు. కొత్తపేట రైతు సేవా కేంద్రంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ జరుగుతోందని.. దీన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవకి సంబంధించి డేటా ఎంట్రీ జరుగుతోందని.. రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఏఈఓ గోపికృష్ణ, నాగరాజు, శివనాగ బాబు, రైతులు పాల్గొన్నారు.

విద్యా హక్కు సద్వినియోగం చేసుకోండి

కుంకలమర్రు (కారంచేడు): గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించే విద్యా హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కారంచేడు సూపర్‌వైజర్ హిమబిందు అన్నారు. మంగళవారం కుంకలమర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కిశోర వికాసం కార్యక్రమంలో మాట్లాడారు. మీ బంగారు భవిష్యత్తుకు చదువు ఎంతో దోహదపడుతుందన్నారు. చదువు లేకపోతే సమాజంలో విలువలు, గుర్తింపు ఉండదని తెలిపారు. బాలల హక్కులకు భంగం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని.. పోక్సో కేసులు నమోదు చేస్తామని.. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. పార్వతి, సునీత, వీరమ్మ, సుధారాణి పాల్గొన్నారు.

పీ 4 మార్గదర్శకాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీఓ నేతాజీ

కారంచేడు: గ్రామాల్లో చేపడుతున్న పీ4 సంక్షేమ కార్యక్రమాలపై స్థానిక నాయకులతో పాటు, గ్రామ కార్యదర్శులు, సంబంధిత అధికారులు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ కె. నేతాజీ అన్నారు. మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశపు హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామాల్లో పేదరికంతో ఉన్న కుటుంబాలను గుర్తించడంతో పాటు, వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

మండప నిర్మాణానికి విరాళం

అద్దంకి: మండలంలోని శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ముఖ మండప నిర్మాణానికి దాతలు విరివిగా విరాళాలు ఇస్తున్నారు. మంగళవారం కొరిశపాడు మండలంలోని రావినూతల గ్రామానికి చెందిన నల్లూరి బాలకోటయ్య బసవమ్మల జ్ఞాపకార్థం గొట్టిపాటి సురేశ్‌బాబు, హేమంత్ రూ.1,00,108 అందజేసినట్లు ఏసీ తిమ్మనాయుడు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

పర్చూరు(చినగంజాం): రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయాలని పర్చూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. మోహనరావు సూచించారు. మంగళవారం నూతలపాడులోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయం గురించి గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ కె. చిన్న, వి. సతీష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోలలపూడిలో నేత్ర దానం

ఇంకొల్లు(చినగంజాం): కోలలపూడి గ్రామానికి చెందిన కందిమళ్ళ సుబ్బారావు(82) మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులు అతని నేత్రాలను దానం చేశారు. ఇంకొల్లు రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో దాత నేత్రాలను గుంటూరు శంకర కంటి వైద్యశాల వైద్యులు సేకరించారు. దాత కుటుంబ సభ్యులు భార్య అన్నపూర్ణమ్మ, కుమార్తెలు అంజమ్మ, అనంతలక్ష్మి, రమాదేవి, రంగబాబులను రోటరీ క్లబ్ ఇంకొల్లు సెంట్రల్ అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, జెట్టి వెంకటేశ్వర్లు, రోటరీ సభ్యులు అభినందించారు.



కొణిదెన బ్రహ్మకుండంలో ఏర్పాటు చేసిన లక్ష్మీదేవి సమేత లక్ష్మీ నారాయణుడు



జంటనాగులతో వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి



పూజాకార్యక్రమ హోమాల్లో పాల్గొన్న జంటలు (ఫైల్)

బ్రహ్మకుండం..ఆధ్యాత్మిక వరం

- ఆరేళ్లుగా పలు దేవాతామూర్తుల విగ్రహాల ఏర్పాటుతో ప్రతి మహోత్సవాలు
- గణపతి నవరాత్రులు, కార్తీకమాస పూజలు
- పరిసర గ్రామాల నుంచి తరలివస్తున్న భక్తులు
- ఆహ్లాదకరంగా బ్రహ్మకుండ ప్రాంతం

బల్లికురవ: మండలంలోని కొణిదెన గ్రామానికి ఘన చరిత్ర ఉంది. 12వ శతాబ్దంలో ఈ గ్రామాన్ని రాజులు పరిపాలించినట్లు చరిత్రలు చెబుతున్నాయి. గ్రామం నుంచి నక్కబొక్కలపాడు వెళ్లే రహదారిలోని కొండకు తూర్పు బాగంలోని బ్రహ్మకుండంలో అప్పట్లో సంవత్సరం పొడవునా నీళ్లు ఉండేవి. మునులు ఇక్కడ తపస్సు చేసి గ్రామంలోని పలు ఆలయాల్లో పూజలు చేశారనేది పురాణ గాథ. ఇటువంటి ప్రాంతంలో పలు దేవతా విగ్రహాల ఏర్పాటుతో అభివృద్ధి చేయాలని కొణిదెన గ్రామంతోపాటు ఆ పంచాయతీలోని గంగపాలెం వాసులు భావించారు. ఆరేళ్లుగా విగ్రహాల ఏర్పాటుతో బ్రహ్మకుండం అభివృద్ధి పర్చేందుకు 2019లో కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ బ్రహ్మకుండంలో నీరు నిల్వకు ఏర్పాటుతోపాటు కార్తీకమాసం పరువడి రోజుల్లో వచ్చే భక్తులు బ్రహ్మకుండంలో స్నానాలు చేసేందుకు ఇక్కడ లక్ష్మీనారాయణుడు, బ్రహ్మదేవుడు, లక్ష్మీ దేవి విగ్రహాలు ఏర్పాటు చేశారు. శుభకార్యక్రమాలు నిర్వహించు కొనేందుకు విశాలమైన, 2 గదుల నిర్మాణాన్ని చేపట్టారు. మర్రి చెట్టు అరుగుపై పురాతన కాలంలో ప్రతిష్ఠించిన జంటనాగులు, గణపతి విగ్రహాలు ఒరిగి పోయాయి.



ఓంకార ధ్యానపరమేశ్వరుడు

అరుగు పునఃనిర్మాణంతో ఇక్కడే జంటనాగులు, గణపతి వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడిని ప్రతిష్ఠించారు. శివలింగం, పార్వతి అమ్మవారు. దక్షిణామూర్తి, పంచముఖ ఆంజనేయస్వామి, నవగ్రహాలు ఏర్పాటుతో ధూపదీప నైవేద్యాలతో నిత్యపూజలందుకుంటున్నారు. కొణిదెన పంచాయతీలోని గంగపాలెం గ్రామాలకు చెందిన వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వారంతా ఇక్కడ అభివృద్ధి పనులకు చేయూతనిస్తున్నారు. విద్యుత్ ప్రత్యేక లైన్ ఏర్పాటుతో ఈ



దక్షిణామూర్తి

ఆలయాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా..

ఆధ్యాత్మిక కేంద్రంగా ఏడాదికేడాదికి దేవతామూర్తుల విగ్రహాల ఏర్పాటుతో అభివృద్ధి పనులు జరగడంతో ఇక్కడ ఆహ్లాదకరంగా ప్రశాంత వాతావరణం నెలకొంటుంది. చిన్నపిల్లలకు పుట్టింట్రుకలు, చెవిపోగులు, అన్నప్రాసన, నామకరణ మహోత్సవాలతో తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. అర్చకులు, కొణిదెన శ్రీరామమూర్తి, అద్దం



పంచముఖ ఆంజ నేయస్వామి

కి నాగబ్రహ్మాచారి వచ్చే భక్తులకు కావాల్సిన పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామం నుంచి బ్రహ్మకుండం ఆలయాలకు వెళ్ళే రోడ్డును సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి పరచాలని గ్రామస్తులు, భక్తులు వేడుకుంటున్నారు.

కల్యాణోత్సవాలు

ప్రతి సంవత్సరం మాఘ మాసంలోని భీష్మ ఏకాదశి వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరుని వార్షిక కల్యాణం ఆరేళ్లుగా నిర్వహిస్తున్నారు. వివాహాలు

రహదారిని సీసీ రోడ్డుగా మార్చండి



ఎంతో చరిత్ర కలిగిన బ్రహ్మకుండాన్ని ఇటీవల కాలంలో భక్తుల సహకారంతో దేవాతా మూర్తుల విగ్రహాల ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక కేంద్రంగా ఆహ్లాదకంగా ఉన్న బ్రహ్మకుండం వద్దకు వెళ్లేందుకు రహదారి సక్రమంగా అభివృద్ధి చేస్తే వర్షాకాలంలో కూడా ఆలయాలకు వెళ్లవచ్చు.

– చల్లగుండ్ల మస్తానయ్య

కాని యువతీ, యువకుల కోసం తల్లిదండ్రులు, సంతానం కోసం భార్యభర్తలు ప్రతి సంవత్సరం 30 నుంచి 40 జంటల పూజల్లో పాల్గొంటున్నాయి. వేదమంత్రోచ్ఛరణలతో జరిగే ఈ వేడుకలు చూసేందుకు సమీప గ్రామాల నుంచి భారీగా తరలివస్తుంటారు. గణపతి నిలువెత్తు విగ్రహం ఏర్పాటుతో శరన్నవరాత్రులు, శివకేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీకమాసంలో ఈ బ్రహ్మకుండంలో స్నానాలు చేసేందుకు బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాలతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తుంటారు. ఇప్పటికి సుమారు రూ.2 కోట్లకు పైగా వెచ్చించడం విశేషం.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒత్తిడి లేని విద్య



చీరాల: పాఠశాల సంసిద్ధత ఉత్సవాలను ప్రారంభిస్తున్న సీడీపీఓ ఝాన్సీ

చీరాల రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో క్రమ శిక్షణతో పాటు ఒత్తిడిలేని ఆటపాటలతో విద్య అందిస్తున్నట్లు వేటపాలెం ఐసీడీఎస్ సీడీపీఓ టి. ఝాన్సీ అన్నారు. మంగళవారం ఐసీడీఎస్ సి- సెక్టార్ మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్, తూర్పుకాపుల వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐటీసీ బంగారు భవిష్యత్ ప్రథమ్‌వారి సహకారంతో పాఠశాల సంసిద్ధత ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ కవిత, ఐటీసీ ప్రథమ్ కోఆర్డినేటర్ త్రివేణి, అంగన్‌వాడీ టీచర్లు ఇంద్రాని, గ్లోరి, రోజా, పద్మలత, శైలజ, లక్ష్మీ, నాంచారమ్మ, ఝాన్సీ, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

విజ్ఞానంతో పాటు ఆటపాటలు అవసరం



వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు

సంతమాగులూరు (అద్దంకి రూరల్): వేసవి విజ్ఞాన శిబిరాలతో విద్యార్థులకు విజ్ఞానంతోపాటు ఆటపాటల్లో పట్టు సాధించవచ్చని సంతమాగులూరు లైబ్రేరియన్ బాదం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం శాఖ గ్రంథాలయంలో వేసవివిజ్ఞాన శిబిరం 13వ రోజులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చెస్, క్యారం, ఇన్‌బోర్డు లూడో తదితర ఆటలాడించినట్లు చెప్పారు. 17 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

కిశోర బాలికలు జాగ్రత్త



అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంరక్షకులు

మార్టూరు: మహిళలు ప్రాథమిక దశ నుంచే విద్య, సామాజిక, సాంఘిక అంశాలతో పాటు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటే మెరుగైన సమాజం ఏర్పడుతుందని మహిళా సంరక్షకురాలు లక్ష్మీ సుకన్య అన్నారు. స్థానిక మద్ది సీతాదేవి కాలనీలో మంగళవారం నిర్వహించిన కిశోరి వికాసం కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి శిక్షణ నిర్వహించారు. 11 నుంచి 18 సంవత్సరాల మధ్య సమాజంలోని వ్యక్తుల మధ్య సంచరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బాలికలకు అవగాహన కల్పించారు. పోక్సో చట్టం బాలికలకు ఉపయోగపడే విధానం, మహిళల అక్రమ రవాణా, ఎదుర్కోవాల్సిన విధానాల గురించి వివరించారు. ఏఎన్ఎం మెర్సీ, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, రాణి సునీత రమాదేవి, కమలమ్మ, అంజలి, ఈశ్వరి పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ గ్రామోత్సవం

అద్దంకి రూరల్: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయ దేవస్థానంలో ప్రతిష్ఠించనున్న ధ్వజస్తంభానికి అద్దంకి పట్టణం నుంచి శిగంరకొండ వరకు గ్రామోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా ధ్వజస్తంభ దాత మేదరమెట్ల శంకర రెడ్డి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ధ్వజస్తంభానికి మహిళలు కొబ్బరికాయలు కొట్టి హారతులిచ్చారు. గ్రామోత్సవం అద్దంకిలోని మెయిన్‌రోడ్ నుంచి పాత బస్టాండ్ సెంటర్, గాంధీ బొమ్మసెంటర్ వీదుగా భవాని సెంటర్ నుంచి శింగరకొండకు చేరుకున్నారు. శింగరకొండ ఏసీ తిమ్మనాయుడు పర్యవేక్షించారు.

కొణిదెనలో నాగప్రతిష్ఠకు అంకురార్పణ

బల్లికురవ: మండలంలోని కొనిదెన గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి నాగప్రతిష్ఠకు అంకురార్పణ చేశారు. బుధవారం విగ్రహాల ప్రతిష్ఠ, అనంతరం గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర శాంతి కల్యాణం, శిఖరానికి మహాకుంబాభిషేకం, అన్నసంర్పణ చేపడుతున్నట్లు కమిటీ వారు వివరిచారు.

కౌలు రైతులు దరఖాస్తు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి మేరమ్మ



జె.పంగులూరు: మాట్లాడుతున్న తహసీల్దార్ సింగారావు

యద్దనపూడి: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు గాను కౌలు రైతులు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి మేరమ్మ సూచించారు. అనంతవరంలో పంటసాగుదారుల హక్కు పత్రం జారీ కోసం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ కౌలురైతుల గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే రైతులు ఆధార్ కార్డు, పొలం పాస్‌బుక్ జెరాక్స్‌ను వీఆర్వోకు అందజేస్తే నాలుగురోజుల్లో గుర్తింపుకార్డులను కౌలు రైతులకు అందజేస్తామని తెలిపారు. ఈ కౌలురైతుల కార్డుల ద్వారా పంటనష్ట పరిహారం, రాయితీపై ఎరువులు, పురుగుమందులు అలాగే ఆయా బ్యాంకుల ద్వారా పంటరుణాలు పొందటానికి దోహదపడతాయన్నారు. కౌలురైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు విష్ణుప్రసాద్, ఏఈఓ ఆర్. మధుప్రియ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

జె.పంగులూరు: రైతుల వద్ద నుంచి కౌలుకు పొలం తీసుకున్న రైతులు తప్పని సరిగా సాగు హక్కు పత్రం తీసుకోవాలని మండల తహసీల్దార్ పి. సింగారావు అన్నారు. రామకూరు, బైటమంజులూరులోని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పంట సాగు హక్కు పత్రంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ సింగారావు మాట్లాడుతూ పంట బీమా, ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే పంట నష్టం, వ్యవసాయ రుణాలు తదితర ఉపయోగాల గురించి వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క కౌలు రైతు కార్డులు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 14న కొండమంజులూరు, 15 ముప్పవరం, కొండమూరు, 16 కోటపాడు, బూదవాడు, 17 పంగులూరు, చందలూరు, 19 రేణింగవరం, కశ్యాపురం, 20 అలవలపాడు, తూర్పు తక్కెళ్ళపాడు, 21వ తేదీ తూర్పు కొప్పెరపాడు, నూజెళ్ళపల్లిలో జరుగుతాయన్నారు. ఆర్‌ఐ శ్వేత, గ్రామ రెవెన్యూ, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ పీడీ అవార్డుకు ఎంపిక

వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన ఫిజికల్ డైరెక్టర్ అన్నం శ్రీనివాసరావు బెస్ట్ ఫిజికల్ ఎడ్యూకేషన్ పర్సనల్ అవార్డు పొందనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు మంగళవారం తెలిపారు. ప్రిన్సిపాల్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూ మే 10 జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ డే ఉత్సవాల్లో భాగంగా ఈ అవార్డు పీడీ పొందినట్లు తెలిపారు. అలాగే యూనివర్సిటీలో పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, తైక్వాండో, బాడీ బిల్డింగ్ క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో కళాశాల జట్టు పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబచి విన్నర్‌గా నిలచిందన్నారు. వెయిట్ లిఫ్టర్ ఖాజావలికి రూ.25వేలు చెక్కును వైస్‌చాన్స్‌లర్ అందించినట్లు తెలిపారు.



మెమొంటో అందుకుంటున్న పీడీ శ్రీనివాసరావు

ముఖ మండప నిర్మాణానికి విరాళం

అద్దంకి: మండలంలోని శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ముఖ మండప నిర్మాణానికి దాతలు విరివిగా విరాళాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం నెల్లూరు జిల్లా శ్రీరాములు రెడ్డి లీలా అపార్ట్‌మెంట్స్ రామలింగాపురానికి చెందిన పుచ్చలపల్లి పవన్‌కుమార్‌రెడ్డి రాతి ముఖ మండప నిర్మాణానికి రూ.1,11,116 అందజేసినట్లు ఏసీ తిమ్మనాయుడు తెలిపారు.



విరాళం అందజేస్తున్న దాతలు

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయాధికారులు

సంతమాగులూరు (అద్దంకి రూరల్): ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని మాస్టర్ ట్రైనర్ శిరీషా అన్నారు. మంగళవారం మండలంలోని కొమ్మాలపాడు యూనిట్ పరిధిలోని కుందురూ రైతుసేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ గ్రామసభ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవటమే కాకుండా రసాయనిక రహితమైన పంటలే పండించుకోని ఆరోగ్యాలను కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఉత్తమ రైతులను సన్మానించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కుప్పకొండలు, బోడెపూడి రామారావు, వెంకటలక్ష్మి, వెంకటరత్నం, సులోచన, కోటేశ్వరమ్మ రైతులు పాల్గొన్నారు.

సొసైటీ మాజీ అధ్యక్షుడు మృతి

మేదరమెట్ల: పమిడిపాడు పంచాయితీ పరిధిలోని కృష్ణంరాజువారి పాలెం (రెడ్డిపాలెం) గ్రామానికి చెందిన పమిడిపాడు సొసైటీ మాజీ అధ్యక్షుడు కేసరి వెంకట రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో గుంటూరులో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. అద్దంకి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి సోదరుడు.. వైఎస్సార్‌సీపీ నాయకుడు నరసింహారెడ్డి వెళ్లి వెంకటరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన వెంట రామశేషశర్మ ఉన్నారు.



కేసరి వెంకటరెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్న పానెం నరసింహారెడ్డి తదితరులు